12 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద జరిపిన సోదాల్లో తమిళనాడు కడలూరు జిల్లాకు చెందిన శివ ప్రకాశం అనే వ్యక్తి వద్ద 12 కేజీల గంజాయిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా సదరు గంజాయిని ఒరిస్సా రాష్ట్రంకు చెందిన జితేందర్ అనే వ్యక్తి సరఫరా చేస్తున్నాడని, గంజాయి రవాణాతో సంబంధం కలిగిన తమిళనాడు కన్యాకుమారి ప్రాంతాలకు చెందిన రాజేష్ పై కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడిన శివ ప్రకాశంను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని తిరుపతి ఎస్పి కృష్ణకాంత్ తెలిపారు.

కిక్ బాక్సింగ్ జాతీయ పోటీల్లో దినేష్‌కు కాంస్య పతకం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కిక్ బాక్సింగ్ జాతీయస్థాయి పోటీల్లో జెఎన్‌టియుజివి తరపున పాల్గొన్న విశాఖ రఘు కళాశాలకు చెందిన కె.దినేష్‌కు కాంస్య పతకం లభించింది. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు మీరట్‌లో ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయి పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా దినేష్‌ను యూనివర్శిటీ విసి కె. వెంకట సుబ్బయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ బయసుమ సత్కరించారు.

ఇ-నామ్‌కు సున్నం..!

- పది లక్షల టన్నులకు 12 మంది కొనుగోలుదారులు
- ముఖ్యమంత్రి సొంత జిల్లా మార్కెట్‌యార్డులో వేలం
- 'అనంత'లో ఇ-నామ్ పద్ధతిలో చీని పంట కొనుగోలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రైతులకు మేలు చేస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల కొనుగోలుకు తీసుకొచ్చిన ఇ-నామ్(జాతీయ వ్యవసాయ మార్కెట్) పద్ధతికి వ్యాపారులు, అధికారులు కలసి సున్నం పెట్టారు. ఆన్‌లైన్‌లో ఎక్కడి నుంచి అయినా పంట కొనడం ద్వారా రైతులకు అద నపు ఆదాయం సమకూరుతుందని ఈ పద్ధతిని 2016లో కేంద్రంలోని బిజెపి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ విధానం వ్యాపారుల పాలిట వరంగా మారిందని చెప్పవచ్చు. గతంలో వేలంలో ఒకరిద్దరు వ్యాపారులైనా పోటీ పడేందుకు అవ కాశం ఉండేది. ఇప్పుడు ఇనామ్ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు, బయటి వ్యక్తులెవరూ కొనుగోలుకు రాకుండా ఇక్కడున్న వ్యాపారులే మేనేజ్ చేస్తూ రైతులను నిలువునా ముంచేస్తున్నారు. స్థానిక వ్యాపారులు నిర్ణయించేదే ధర అవుతోంది.

పది లక్షల టన్నులకు 12 మంది వ్యాపారులు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 42,490 హెక్టార్లలో చీనీపంట ఉంది. రాష్ట్రంలోనే అత్యధికంగా దిగుబడి అనంతపురం జిల్లాలోనే వస్తుంది. ఇక్కడ ఏడాదికి సగటున పది లక్షల టన్నుల దిగుబడి చీని పంట వస్తుంది. ఇంత పెద్దఎత్తున పంట వచ్చే ఈ జిల్లాలో ఉన్న చీనీ మార్కెట్ అనంతపురం వ్యవసాయ మార్కెట్ ఒక్కటే. ఇక్కడ చూస్తే కేవలం 12 మంది వ్యాపారులు మాత్రమే మార్కెట్ శాఖ వద్ద రిజిస్టర్ అయ్యి ఉన్నారు. వీరు నిర్ణయించినదే ధరగా అమలు జరుగుతోంది. ఉత్తరాది వ్యాపారులు వచ్చినా నేరుగా కొనుగోలు చేయడానికి వీల్లేని పరిస్థితులున్నాయి. ఈ వ్యాపారుల వద్ద నుంచే కొనుగోలు చేసుకుని వెళ్తుండటం ఆనవాయితీగా మారింది. ఉన్న అతికొద్ది మంది వ్యాపారులు సిండికేట్ అవడంతో వారు నిర్ణయించినదే ధరగా మారుతోంది. కొత్త వ్యాపారులను రప్పించి కొనుగోళ్లు పెంచే విధంగా చూడాల్సిన మార్కెటింగ్ శాఖ మౌనంగా ఉంటూ అది తమ బాధ్యత కాదన్నట్టుగా ఉండటం గమనార్హం.

పనిచేయని సైన్ బోర్డు

ఇనాం పద్ధతిలో వ్యాపారం మొదలయ్యాక దేశంలో ఏ మార్కెట్‌లో చీనీ ధర ఎంతకు పోతోందన్నది ఎప్పటికప్పుడు సైన్‌బోర్డులో డిస్‌ప్లే అవుతూ ఉండాలి. కానీ అనంత మార్కెట్‌లో అలా జరగడం లేదు. గత సీజన్ నుంచి అది పనిచేయకుండా ఉంది. అధికారులు ఈ విషయాన్ని కూడా గుర్తించకపోవడం గమనార్హం. ఈ అంశంపై కార్యదర్శి జయలక్ష్మిని వివరణ కోరగా పనిచేస్తోందని చెప్పారు. పని చేయడం లేదని చెప్పగా ఆమె కింది స్థాయి ఉద్యోగినిని అడిగారు. కింది స్థాయి ఉద్యోగి పనిచేయడం లేదని చెప్పగా తన దృష్టికి తీసుకు రావాలి కదా అని సదరు ఉద్యోగికి చెప్పడం గమనార్హం.

నాలుగు శాతం కమీషన్ అయితే పది శాతం వసూళ్లు..!

వ్యవసాయ మార్కెట్‌లో నాలుగు శాతం మాత్రమే కమీషన్ తీసుకోవాలని నిబంధనలున్నాయి. ఈ నిబంధనలను అధికారుల కళ్లెదుటే యధేచ్ఛగా వ్యాపారులు ఉల్లంఘించి పది శాతం వసూలు చేస్తున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం నాడు రైతులు మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఫయాజ్ బాషా, కార్యదర్శి జయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. ఎవరూ ఇప్పటి వరకు ఫిర్యాదు ఇవ్వలేదు కాబట్టి చర్యలు తీసుకోలేదని. ఎవరైనా ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలపడం కొసమెరుపు. ఓవైపు రైతులు తమకు నష్టం జరుగుతోందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నా మార్కెట్‌యార్డు అధికారులు పట్టించుకోకుండా నిబంధనల సాకు చూపడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఇక్కడేమో ఇనాం.. పులివెందులలో వేలం..!

అనంతపురం మార్కెట్‌లో ఇనాం పద్ధతి కాకుండా వేలం ద్వారా చీనీ పంట కొనుగోళ్లు చేపట్టాలని రైతులు అడుగుతుంటే... అది ప్రభుత్వ నిర్ణయమని మార్కెటింగ్ శాఖ అధ్యక్షులు ఫయాజ్ బాషా, కార్యదర్శి జయలక్ష్మి చెబుతున్నారు. అయితే ఇందుకు భిన్నంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందుల్లో వేలం పద్ధతిలోనే కొనుగోళ్లు సాగుతున్నాయి. ఇదే విధానాన్ని ఇక్కడా అమలు జరపని రైతులు అడుగుతుంటే మాత్రం నిబంధనలు అంటూ అధికారులు సమాధానం ఇస్తున్నారు. వేలంలో అయితే రైతుకు పంట ఏ ధరకు అమ్ముడుపోతోందన్న విషయం అయినా తెలిసే అవకాశముందని రైతులు చెబుతున్నారు. ఇనాం పద్ధతిలో ఎంతకు అమ్ముడుపోయిందన్న వివరాలు కూడా తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎంపి అవినాష్‌రెడ్డికి నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైసిపి ఎంపి అవినాష్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలంటూ వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి దాఖలు చేసిన పిటిషన్‌ను సిజె ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. అవినాష్‌రెడ్డితోపాటు సిబిఐ, వివేకా కుమార్తె సునీతకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 28కి వాయిదా వేసింది.

ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు & మౌళికసదుపాయాల అభివృద్ధి సంస్థ

మొదటి అంతస్తు, రీజనల్ డ్రగ్స్ స్టోర్స్ బిల్డింగ్, ఎస్ఎంసి కాంపౌండ్, ఎన్‌హెచ్16 సర్వీస్ రోడ్, గునదాలా, విజయవాడ-8, ఫోన్ నం. 08662533455; ఇ-మెయిల్ ఐడి: eeapmsidc.krishnadt@gmail.com

టెండరు ప్రకటన నం. 15/ఇఇ/ఎపిఎంఎస్ఐడిసి డివిజన్/కృష్ణా-డిటి/విజెఎ/డిజ/2023-24, తేది: 14.03.2024

దిగువ రకాల వంటి, ప్రభుత్వ జెనెరల్ ఆసుపత్రి, విజయవాడ లో పనులు యొక్క **పన్నెండు (12)** నంబర్ల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి, అవి: 1) పాత జిజిహెచ్, విజయవాడ వద్ద ఎన్‌ఆర్‌సి బిల్డింగ్‌కు అవసరమైన మరమ్మత్తులు (2వ పిలుపు), 2) డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, విజయవాడ వద్ద ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయుట మరియు 3) జిజిహెచ్, విజయవాడలో వార్షిక నిర్వహణ& మరమ్మత్తు పనులు (10 పనులు). ఇతర వివరాలను **18.03.2024, ఉ 10:30గం.ల తరువాత** నుండి వెబ్‌సైట్:**https://tender.apeprocurement.gov.in**వద్ద చూడవచ్చును.

సం/- కె. నాగార్జున రావు, బి.టెక్., ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్.

DIPR No:2787PP/CL/ADVT/1/1/2021-22

కేంద్ర ప్రభుత్వం, సౌత్‌ఈస్ట్ రీజియన్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13(4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30(6) (ఎ) విషయంలో

మరియు

ఇన్ఫోషేర్ సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దీని రిజిష్టర్డు ఆఫీసు: **ఇ.నెం.3-28-18/109, ఫ్లాట్ నెం.ఎస్-5, విజేత టవర్స్, 1వ లేన్, రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006** కలిగియున్న విషయంలో

.....పిటిషనర్

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, **"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం"** నుండి **"తెలంగాణ రాష్ట్రానికి"** కంపెనీ దీని రిజిష్టర్డు ఆఫీసును మార్చు ఉద్దేశ్యంతో 26 డిసెంబర్, 2022న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వం వారికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ప్రతిపాదిస్తున్నది.

కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు ఆక్షేపణలకుగల కారణాలు చూపుతూ అఫిడెవిట్ మద్దతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా బట్వాడా చేయవచ్చును.

ఇన్ఫోషేర్ సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
రిజిష్టర్డు ఆఫీసు: **ఇ.నెం.3-28-18/109, ఫ్లాట్ నెం.ఎస్-5, విజేత టవర్స్, 1వ లేన్, రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006**

దరఖాస్తుదారు తరపున మరియు కొరకు
ఇన్ఫోషేర్ సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సం/-
వి గోపాల క్రిష్ణ
డైరెక్టర్
డిఐఎన్: 02060466

తేది: 14 మార్చ్, 2024
ప్రదేశం: గుంటూరు

ఏప్రిల్16 నుంచి కోదండరాముడి బ్రహ్మోత్సవాలు

22న కల్యాణోత్సవం : టిటిడి జెఇఒ వీరబ్రహ్మం

ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న జెఇఒ వీరబ్రహ్మం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 16 నుంచి నిర్వహించనున్నట్లు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం తెలిపారు. శుక్రవారం బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్16న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 22న శ్రీ కోదండరాముడి కల్యాణం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు, కల్యాణానికి హాజరయ్యే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నెల రోజుల ముందే టిటిడి ఈ పనులను ప్రారంభించిందని తెలిపారు. కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీపై సమీక్షించామన్నారు. యాత్రికులందరికీ ముత్యాల తలంబ్రాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయనతో పాటు టిటిడి చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ గుణభూషణరెడ్డి, డిప్యూటీ ఇఒలు, నటేష్‌బాబు, ప్రశాంతి, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ ఉన్నారు.

చికిత్స పొందుతూ ఇంటర్ విద్యార్థిని మృతి

వైద్యుల నిర్లక్ష్యమే అంటూ ఆసుపత్రి ముందు ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

అనంతపురంలోని శ్రీనివాస న్యూరో ఆసుపత్రిలో ఎ.నారాయణపురం గ్రామానికి చెందిన అంకిత (19) చికిత్స పొందుతూ శుక్రవారం పరిస్థితి విషమించి మృతిచెందారు. అయితే వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే... ఎ.నారాయణపురానికి చెందిన అంకిత మెదడులో గడ్డ ఉందని రెండు రోజుల క్రితం ఆసుపత్రిలో చేరారు. తమ బిడ్డకు రక్తం తక్కువగా ఉందని, రక్తం ఎక్కించే క్రమంలో మృతి చెందిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆరునెలలుగా చికిత్స కోసం ఆసుపత్రి చుట్టూ తిగురుతూ దాదాపు రూ.8లక్షలకు పైగా ఖర్చు చేశామని మృతురాలి తల్లిదండ్రులు వాపోయారు. అంత ఖర్చు చేసినా అఖరికి తమ కూతురు చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ చనిపోయిందని ఆరోపించారు.

నకిలీ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటిఐలో ఉద్యోగం

- ఫిర్యాదుతో అధికారుల దర్యాప్తు
- ఉద్యోగం నుంచి తొలగింపు

ప్రజాశక్తి-బొబ్బిలి (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా బొబ్బిలిలోని ప్రభుత్వ ఐటిఐలో నకిలీ సర్టిఫికేట్‌లతో ఉద్యోగం పొందిన విషయం వెలుగులోకి వచ్చింది. జిల్లా అధికారుల దర్యాప్తులో నకిలీ సర్టిఫికేట్‌లుగా నిర్ధారణ కావడంతో ఉద్యోగం నుంచి అతనిని టెర్మినేట్ చేశారు. శ్రీకాకుళం జిల్లా సొంపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన మెట్ట సిద్దార్థ నకిలీ సర్టిఫికేట్‌లతో ప్రభుత్వ ఐటిఐలో 2021లో ఎటిఒగా ఉద్యోగం సాధించారు. అదే గ్రామానికి చెందిన ఒక యువకుడు నకిలీ సర్టిఫికేట్‌లతో సిద్దార్థ ఉద్యోగం పొందినట్లు ఐటిఐ ఉన్నతాధికారులకు, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేశారు. విజయనగరం ఐటిఐ ప్రిన్సిపాల్, విజిలెన్స్ అధికారులు వేర్వేరుగా చేపట్టిన దర్యాప్తులో నకిలీ సర్టిఫికేట్‌లను గుర్తించి ఉద్యోగం నుంచి అతన్ని టెర్మినేట్ చేయాలని ఉన్నతాధికారులకు సిఫార్స్ చేశారు. దీంతో ఆయనను టెర్మినెట్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

ఒకే ఏడాదిలో ఇంటర్, ఐటిఐ సర్టిఫికేట్

మెట్ట సిద్దార్థ ఒకే ఏడాదిలో ఇంటర్, ఐటిఐ సర్టిఫికేట్ పొందినట్లు అధికారులు గుర్తించారు. శ్రీకాకుళం జిల్లా హరిపురం సిద్దార్థ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసినట్లు 2010 జూన్‌లో సర్టిఫికేట్ పొందగా, అదే ఏడాది జూలైలో పలాస ప్రభుత్వ ఐటిఐలో ఎలక్ట్రీషియన్ ట్రేడ్ పూర్తి చేసినట్లు సర్టిఫికేట్ పొందారు. ఒకే ఏడాదిలో ఇంటర్, ఐటిఐ పూర్తి చేసినట్లు సర్టిఫికెట్లు ఉండడంతో పాటు ఆంధ్రా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసినట్లు నకిలీ సర్టిఫికేట్ గుర్తించారు.

పోలీసులకు ఫిర్యాదు

నకిలీ సర్టిఫికేట్‌లపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జివి రమణరావు చెప్పారు. నకిలీ సర్టిఫికేట్‌లపై దర్యాప్తు చేయగా నిర్ధారణ కావడంతో సిద్దార్థను ఉద్యోగం నుంచి టెర్మినేట్ చేసినట్లు ఉన్నతాధికారులు నుంచి ఉత్తర్వులు వచ్చాయని చెప్పారు. ఉన్నతాధికారులు సూచనలతో పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశామని చెప్పారు.

భారత విమానాశ్రయ సంస్థ
(షెడ్యూలు'ఎ' మిని రత్న-క్యాటగరి-1 పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్)
రాజీవ్ గాంధీ భవన్, సర్దార్‌గంజ్ ఎయిర్‌పోర్ట్, న్యూఢిల్లీ-110003.

గేట్ 2024 ద్వారా ఎగ్జిక్యూటీవ్స్ నియామకం
(ప్రకటన నం. 02/2024/సిహెచ్‌క్యూ)

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ), భారత ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్, మిని రత్న క్యాటెగరి-1 స్టేటస్‌తో ఎఎఐ ఆమెదించి, దేశంలో నేల మరియు గాలి, రెండింటిపై నెలకొల్పుట, ప్రమణాలు పెంచుట, నిర్వహణ మరియు సివిల్ ఎవియేషన్ మౌళిక సదుపాయలను మేనేజ్‌చేయుట బాధ్యతతో ఎంట్రస్ట్‌డ్‌గా పార్లమెంట్ చట్టం ద్వారా నిర్మితమైనది. నేరుగా నియామకం ద్వారా దిగువ పేర్కొన్న ఖాళీలను నింపుట కొరకు రూ.40,000- 1,40,000(ఇ-1) పేస్కేల్ లో ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్-సివిల్, ఇంజినీరింగ్-ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్& ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ విభాగాలలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టు కొరకు వాలిడ్ గేట్ 2024 స్కోర్ ఉత్తీర్ణులైన సామర్థ్యం మరియు అర్హతగల అభ్యర్థుల నుండి మేము దరఖాస్తులును ఆహ్వానిస్తున్నారు.

క్ర. సం.	పోస్టు పేరు	విద్యార్హతలు	గేట్ పేపర్ కోడ్	ఖాళీల మరియు రిజర్వేషన్‌ల సంఖ్య									
				TOTAL	UR	EWS	OBC (NCL)	SC	ST	పిడబ్ల్యుబిడి కొరకు రిజర్వుఅయిన పోస్టు (కలిపి)			
										A	B	C	D & E
1	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఆర్కిటెక్చర్)	ఆర్కిటెక్చర్‌లో బ్యాచలర్ డిగ్రీ మరియు ఆర్కిటెక్చర్ యొక్క కౌన్సిల్‌తో రిజిస్టరై ఉండవలెను	AR	03	03	00	00	00	00	00	01	00	01
2	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఇంజినీరింగ్-సివిల్)	సివిల్ లో ఇంజినీరింగ్/ టెక్నాలజీలో బ్యాచెలర్ డిగ్రీ	CE	90	40	06	22	15	07	00	06	02	08
3	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఇంజినీరింగ్-ఎలక్ట్రికల్)	ఎలక్ట్రికల్ లో ఇంజినీరింగ్/ టెక్నాలజీలో బ్యాచెలర్ డిగ్రీ	EE	106	52	11	20	16	07	00	08	03	10
4	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఎలక్ట్రానిక్స్)	ఎలక్ట్రానిక్స్‌లో స్పెషలైజేషన్‌తో ఇంజినీరింగ్/టెక్నాలజీ ఇన్ ఎలక్ట్రానిక్స్/ టెలికమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్‌లో బ్యాచెలర్ డిగ్రీ	EC	278	137	27	61	41	12	00	00	10	00
5	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)	ఇంజినీరింగ్/కంప్యూటర్ సైన్స్‌లో టెక్నికల్/కంప్యూటర్ ఇంజినీరింగ్/ ఐటిఐ/ఎలక్ట్రానిక్స్‌లో బ్యాచెలర్ డిగ్రీ లేదా కంప్యూటర్ అప్లికేషన్ లో మాస్టర్స్ (ఎంసిఏ)	CS	13	08	01	03	01	00	06	00	00	00

అర్హత నియమావళి మరియు దరఖాస్తు ఫారం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కొరకు, దయచేసి దర్శించండి: మా వెబ్‌సైట్ :www.aai.aero- careers - Recruitment మరియు

ఇది 02.04.2024 నుండి 01.05.2024 వరకు తెరిచి ఉంటుంది.

ఈ ప్రకటన యొక్క హిందీ మాధ్యం దిగువ పేర్కొన్న వెబ్ లింక్/వెబ్ పేజీ పై అందుబాటులో ఉంటుంది:
https://www.aai.aero/sites/default/files/examdashboard_advertisement/Rectt%20Advt%20%20through%20GATE%202024%20-%20Hindi_0.pdf

AAI/CC/N-08/2023-24

CBC 03111/12/0018/2324

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ఆర్)

ఇజ్రాయిల్ మళ్లీ కర్కశత్వం

సహాయం కోసం ఎదురుచూస్తున్న వారిపై బాంబుల మోత • 21 మంది మృతి

గాజా : గాజాపై ఇజ్రాయిల్ సైన్యం దాడులు ఆగడం లేదు. ఆకలి బాధతో ఆహారం కోసం ఎదురుచూస్తున్న వారిపై కొన్ని గంటల వ్యవధిలోనే దారుణంగా దాడులకు పాల్పడింది. గాజాలోని కువైట్ రౌండ్‌ఎబౌట్ అనే ప్రాంతం వద్ద ఆహార పంపిణీ కేంద్రం వద్ద గురువారం ఉదయం ఇజ్రాయిల్ సైన్యం దాడి చేయడంతో పదుల సంఖ్యలో పాలస్తీనీయులు మరణించిన సంఘటన జరిగిన కొన్ని గంటల్లో అదే ప్రాంతంలో మళ్లీ దాడికి పాల్పడింది. గురువారం అర్ధరాత్రి ఈ దాడి జరిగింది. ఆహార సాయం కోసం ఎదురుచూస్తున్న వందలాది మందిపై కాల్పులు జరపడంతో 21 మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు.

ఇటీవలి వారాల్లో సాయం కోసం వేచి వున్న సామాన్యులపై దారుణమైన దాడులకు ఇజ్రాయిల్ తెగబడ్డం సాధరణంగా మారింది. దీంతో గాజాలో సాయం అందుకోవడానికి వెళ్లడం కూడా చాలా ప్రమాదకరమైనదిగా మారింది. తాజాగా దాడులు జరిగిన కువైట్ రౌండ్ అబౌట్ ప్రాంతం మృత్యు కుహరంగా మారిందని మీడియా వర్గాలు వ్యాఖ్యానించాయి. ఆహారం కోసం వెళ్ళిన వారిని ఇలా చంపేస్తుంటే ఇంకా గాజాలోకి సహాయ ట్రక్కులు రావడంలో ప్రయోజనం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇజ్రాయిల్ బలగాల ఈ దూకుడు చర్యలతో సహాయ కార్యకర్తల విధులకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఇప్పటివరకు కేవలం ఇలా ఆహార పంపిణీ కేంద్రాలపై జరిగిన దాడుల్లో 400మంది వరకు పాలస్తీనియన్లు మరణించారు.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 4646 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Kati, Hyderabad, rep.by its Sr.Manager(Law)& Authorized Officer, **...Plaintiff**

And

Sri.B.Raja Sreedhar **...Defendant**

To Sri.B.Raja Sreedhar, S/o.Chinnaiah, Aged about 43 Years, Occ: Business, R/o. GMR VCare Hospital, GMR Nagar, Razam, Srikakulam, Andhra Pradesh-532127.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 5,79,951-09ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 27-03-2024. In case of your failure to attend before the Court on 27-03-2024 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff, FLat. No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

7న కృత్రిమ అవయవాల పంపిణీ శిబిరం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

రాజస్థాన్‌లోని ఉదయపూర్‌కు చెందిన 'నారాయణ సేవా సంస్థాన్' ఆధ్వర్యంలో వచ్చే నెల 7న పోర్టు కళావాణి ఆడిటోరియంలో కృత్రిమ అవయవాల కొలతల శిబిరం నిర్వహిస్తున్నట్టు సంస్థాన్ ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబీసా తెలిపారు. శుక్రవారం దసపల్లా హోటల్లో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో దాదాపు 1000 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కృత్రిమ చేతులు, కాళ్లు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. సంస్థాన్ ప్రజా సంబంధాల అధికారి భగవాన్ ప్రసాద్ గౌర మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీ ద్వారా ఈ కృత్రిమ అవయవాలను తయారు చేసి పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. వికలాంగులు తమ ఆధార్ కార్డు, రెండు ఫుల్ సైజు ఫొటోలు, సదరం సర్టిఫికెట్‌ను తీసుకురావాల్సి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ నిమిత్తం 7230012630 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బంగారు రాజు, సన్ మూర్తి, ఎంవి.రాజశేఖర్, జగదీష్ పాల్గొన్నారు.

గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)

నమోదిత కార్యాలయం : 602, 6వ అంతస్తు, జీరో ఒన్ ఐటి పార్క్, ఎస్ఆర్.నం.79/1, ఘోర్పాడి, ముంధ్వా రోడ్డు, పూణె-411036. శాఖా కార్యాలయం యూనిట్ : 2వ అంతస్తు, ప్లాట్ నం.16, డో.నం.40-6/2-16, సిద్దార్థ పబ్లిక్ స్కూల్ ఎదురు, మొగలరాజపురం, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్.

ఇ-వేలం - అమ్మకం నోటీసు
సర్ఫేసీ యాక్ట్ క్రింద సెక్యూర్డ్ స్టిరాస్తి విక్రయం

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫై